

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం సులభం

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం సులభత రమని వైఎస్సార్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి అన్నారు. -8లో..



అల్లుడి చేతిలో మామ హతం

పిల్లనిచ్చిన మామ అల్లుడి చేతిలో హతమయ్యాడు. ఈ సంఘటన మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలో జరిగింది. -8లో..

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)



	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.100	రూ.128
రెండోరకం	రూ.66	రూ.98

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 784 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)



రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	300	300
సీబీ	-	-

మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 49.82 కిలోలు



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అన్నమయ్య జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9121101001 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష, రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రాజంపేట	రూ. 645/-	తంబళ్ళపల్లె	రూ. 822/-
రైల్వే కోడూరు	రూ. 680/-	మదనపల్లె	రూ. 876/-
రాయచోటి	రూ. 860/-	పీలేరు	రూ. 870/-

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఎన్నెన్నో వర్ణాలు.. అన్నింట్లో లాభాలు

SAKSHI SPECIAL



గుర్రంకొండ ప్రాంతంలో విదేశాలను తలపిస్తున్న రంగురంగుల చేమంతితోట

పడమటి దిక్కున హరివిల్లు వర్ణాల చామంతుల సోయగం కనువిందు చేస్తోంది. విదేశీ పూదోటలను తలపిస్తూ పల్లె ప్రకృతిలో రంగులు పూయిస్తోంది. కాలంతో పాటే 'సాగు'తూ కాసుల పంట పండిస్తోంది. తళతళ మెరిసే రేఖలతో నందన వనాలను తలపిస్తోంది. సాంప్రదాయ రకాలకు భిన్నంగా చేపట్టిన హైబ్రీడ్ చామంతుల సాగు గుబాళిస్తోంది. పుడమిని నమ్ముకుని రైతులు చేపట్టిన ప్రయోగాత్మక విధానం సత్ఫలితాలను అందిస్తోంది. గులాబి చామంతి..కుంకుమ పువ్వు చామంతి.. ఆరెంజ్ చామంతి..మిశ్రమ రంగుల చామంతి.. తెలుపుతో పసుపు పూసుకున్న చామంతి.. ఇలా ఎన్నో రకాలు.. 100 ఎకరాలకు పైగా క్షేత్రంలో కొత్త అందాలను పండిస్తోంది.

-సాక్షి, కడప డెస్క్

- కొత్తరకం పూలసాగుపై రైతుల ఆసక్తి
- హైబ్రిడ్ చామంతిలో విభిన్న రకాల పరిచయం
- 100 ఎకరాల్లో ప్రయోగాత్మకంగా రంగురంగుల పూలసాగు
- విదేశాలను తలపిస్తున్న సప్తవర్ణాల పూదోటలు

అన్నమయ్య జిల్లాలోని పడమటి ప్రాంత (పీలేరు, తంబళ్లపల్లె, మదనపల్లి) రైతులు సరికొత్త పూల రకాల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటి వరకు సాగు చేయని హైబ్రీడ్ చామంతి సాగును గత ఏడాది ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. తక్కువ పెట్టుబడి, అతి తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు సాధించేలా రైతులు 'రంగురంగుల చామంతి' సాగుని ఎంపిక చేసుకోవడం విశేషం. ఈ పూల రకాలకు మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉండటంతో పాటు.. ఏడాది పొడవునా నిలకడైన ఆదాయాన్ని తెచ్చిపెట్టనున్నాయి. అందుకే సాధారణ బంతి, నాటు చామంతి సాగు నుంచి రైతులు వినూత్న సాగు రకాల వైపు మళ్లుతున్నారు.


మదిని దోచే వర్ణాలు

కొత్తగా రైతులు నాటు చామంతిని పోలి ఉండే రెండు విభిన్న హైబ్రీడ్ రకాలను సాగు చేస్తున్నారు. వీటిల్లో హైబ్రీడ్ చామంతి, హైబ్రీడ్ మ్యారీగోల్డ్, మ్యారీ పింక్ పూల రకాలు ఎక్కువగా ఉన్నాయి. హైబ్రీడ్ చామంతిలో పసుపు, తెలుపు రంగులతో పాటు తొలిసారిగా గులాబీ రంగు, కుంకుమ పువ్వు, ఆరెంజ్ రంగుల చామంతి పూల తోటలను వేశారు. అచ్చం నాటు చామంతిలా కనిపించే బుల్లెట్ చామంతి సాగును చేపట్టారు. వీటితో పాటు ఒకే పువ్వులో పసుపు, కుంకుమ మిశ్రమ వర్ణాలతో కనిపించే చామంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. తెలుపులోనే పసుపు రంగు కలిసి ఉండే మరోరకం చామంతికి ప్రస్తుతం మార్కెట్లో మంచి గిరాకీ ఉంది. సెంటువైట్, సెంటుఎల్లో రకం పూల సాగును కూడా ప్రయోగాత్మకంగా చేస్తున్నారు.

మార్కెట్‌లో ధర గుబాళింపు

హైబ్రీడ్ రకం చామంతి పూల సాగుకు మార్కెట్‌లో మంచి ధర పలుకుతోంది. పంటకాలం మూడు నుంచి ఐదు నెలలు కాగా, ఎకరాకు సుమారుగా ఆరు నుంచి ఎనిమిది టన్నుల దిగుబడి వస్తోంది. అయితే ఖర్చు మాత్రం.. ఎకరం హైబ్రీడ్ చామంతి పూల సాగుకు రూ.80వేల నుంచి రూ.90వేల వరకు, అదే మ్యారీగోల్డ్, మ్యారీ పింక్ సాగుకు ఎకరానికి రూ.లక్ష నుంచి రూ. 1.50 లక్షల వరకు ఉంటుంది. హైబ్రీడ్ రకాల్లో ఎకరం పొలంలో 10వేల నుంచి 12వేల మొక్కలను నాటాలి. నర్సరీల్లో 10వేల మొక్కల ధర రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఉంటున్నాయి. వీటికి ఎరువులు, దుక్కులు, కూలీల ఖర్చులు అదనం. మార్కెట్లో హైబ్రీడ్ చామంతి గులాబిరంగు పూల ధర కిలో రూ.60 నుంచి రూ.80వరకు పలుకుతోంది. మ్యారీగోల్డ్ రకాలు కిలో రూ.50 వరకు, మూడురంగులున్న పూలు కిలో రూ. 150 వరకు పలుకుతున్నాయి. మంచి దిగుబడులు వస్తే ఎకరాకు సుమారు రూ.3 లక్షల వరకు గడించడం రైతులకు పెద్దపనేమీ కాదు.

పొరుగు రాష్ట్రాల్లో డిమాండ్



హైబ్రీడ్ రకాల చామంతులకు ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల్లో మంచి గిరాకీ ఉంది. ఇక్కడి నుంచి తెలంగాణ , తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. అలాగే గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు సైతం పంపిస్తారు. పండుగల సీజన్‌లో బయట వ్యాపారులు నేరుగా తోటల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తారంటే వీటి డిమాండ్ అర్థం చేసుకోవచ్చు. రైతులు నారును కర్ణాటక ప్రాంతం నుంచి తీసుకొస్తారు. అన్ని సీజన్‌లలో ఈ పూలు పూస్తాయి. కానీ, దసరా, కార్తీకమాసంలో ఫుల్ క్రేజ్ ఉంటుంది. అందుకే ఆ సీజన్‌లలో ఎక్కువ మంది వీటిని సాగు చేస్తుండటం విశేషం. వీటిల్లో కొన్నింటిని పూజ కోసం మరికొన్ని రకాలను అలంకరణ కోసం వినియోగిస్తుంటారు.

ఆదాయం బాగుంటుందనే..



ఇక్కడ సాగు చేసే కొత్తరకం పూలకు బయట రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంది. పండుగ సీజన్లలో బెంగుళూరు, చెన్నై, విజయవాడ, గుంటూరు వంటి పట్టణాలకు ఎగుమతి చేస్తుంటాం. ఈ పంటల్లో ఖర్చుకు తగ్గ ఆదాయం ఉండటంతోనే సాగు చేస్తున్నాం. - సరస్వతి, కొత్తపల్లె

హైబ్రీడ్ చామంతి సాగు చేశా



ఎకరం పొలంలో హైబ్రీడ్ చామంతి పింక్ రకం పూలను సాగు చేశాం. ఎకరానికి రూ.లక్ష నుంచి రూ. 1.20 లక్షల వరకు ఖర్చు వస్తుంది. మొక్కలు నాటిన ఐదు నెలలకు పూల కోత మొదలవుతుంది. కార్తీక మాసం వస్తే రేటు మరింత బాగుంటుంది. - చలపతి, మొరంపల్లె

100 ఎకరాల్లో ప్రయోగాత్మకంగా



పడమటి ప్రాంత మండలాల్లో రైతులు సుమారు 100 ఎకరాల్లో కొత్త రకం పూల సాగును ప్రయోగాత్మకంగా చేస్తున్నారు. మిశ్రమ వర్ణాల పూలు, గులాబీ రంగు చామంతులు చాలా ప్రత్యేకం. వీటిని ప్రత్యేక అలంకరణల్లో ఎక్కువగా వినియోగిస్తారు. - లక్ష్మీప్రసన్న, ఉద్యాన శాఖ అధికారి, వాల్మీకిపురం క్లస్టర్

సదాశివరాయల కాలంనాటి బావి గుర్తింపు



వైఎస్సార్ జిల్లా తిప్పిరెడ్డిపల్లె సమీపంలో కనుగొన్న సదాశివరాయల కాలంనాటి బావి ఆనవాళ్లు

మైదుకూరు (వైఎస్సార్ జిల్లా): మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె ప్రాంతంలో విజయనగర రాజులలో ఒకరైన సదాశివరాయల కాలం నాటి బావిని కనుగొన్నట్లు మైదుకూరుకు చెందిన పరిశోధకుడు బి.రమేష్ శనివారం తెలిపారు. తిప్పిరెడ్డిపల్లె చెరువు పైభాగంలోని వంకల సమీపంలో దీనిని కనుగొన్నట్లు చెప్పారు. బావి సమీపంలో సదాశివరాయుల కాలం నాటి ఆవాసాలను కూడా గుర్తించినట్టు తెలిపారు. బావి, నివాసాల ఛాయా చిత్రాలను భారత పురావస్తు పరిశోధకశాఖ డైరెక్టర్ మునిరత్నం రెడ్డికి పరిశీలనకు పంపగా ఆయన వాటిని 16వ శతాబ్దం నాటి సదాశివ రాయల కాలంలోని బావి, నివాస ఆనవాళ్లేనని ధ్రువీకరించినట్లు వివరించారు.

ఆర్టీసీ సమ్మర్ స్పెషల్ బస్సులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ సెలవులను దృష్టిలో పెట్టుకుని పలు ప్రముఖ, పర్యాటక, పుణ్యక్షేత్రాలకు బస్సులను నడపనున్నట్లు వైఎస్సార్ జిల్లా కడప రీజినల్ మేనేజర్‌గోపాల్‌రెడ్డి తెలిపారు. అరకోణం, కంచిగుడి, మైలాదుర్రై, చిదంబరం, నాగపట్నం, వేలాంగిణి, నాగూరు దర్గాకు ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటలకు కడప నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరతాయన్నారు. ఈ బస్సులో పెద్దలకు రూ. 2200, చిన్న పిల్లలకు రూ. 1100 ఛార్జిగా నిర్ణయించారన్నారు. పర్యాటక ప్రాంతమైన ఊటీకి సూపర్ లగ్జరీ సర్వీసు ఏర్పాటు చేశామని, రాను పోను పెద్దలకు రూ. 2700, పిల్లలకు రూ. 1350, గోవాకు ఇంద్ర ఏసీ సర్వీసు నడుపుతున్నామన్నారు. ప్రయాణికులు తమ టిక్కెట్లను ముందుగానే రిజర్వు చేసుకోవాలని ఆయన సూచించారు.

వినోద, సాహస క్రీడల కేంద్రంగా హార్సిలీహిల్స్

కలెక్టర్ పీఎస్.గిరీషా



హార్సిలీకొండ అంచుపైకి వెళుతున్న కలెక్టర్ గిరీషా, ఆర్డీఓ మురళీ తదితరులు

బి.కొత్తకోట: బి.కొత్తకోట మండలంలోని వేసవివిడిది కేంద్రం హార్సిలీహిల్స్‌ను వినోద, సాహస ఔత్సాహికులకు క్రీడా కేంద్రంగా తీర్చిద్దిదేందుకు కృషి చేస్తున్నట్టు కలెక్టర్ గిరీషా పీఎస్.అన్నారు. శనివారం మదపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళీ, అధికారులతో కలిసి కొండపై పరిశీలనలు నిర్వహించారు. మధ్యాహ్నం కొండపైకి చేరుకోగానే కాలినడకన పర్యటించారు. గాలిబండ, గవర్నర్‌బంగ్లా, టూరిజం అతిథిగృహాలు, అటవీపర్యావరణ సముదాయం, నిర్మాణంలోని రెవెన్యూ అతిథిగృహం, రెవెన్యూ స్థలాలను పరిశీలించారు. సాహసక్రీడలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇక్కడ అమలులోని ఫ్రీకవుట్ కేంద్రాన్ని పరిశీలించారు. నిర్వాహకులతో చర్చించి ఇంకా ఎలాంటి క్రీడలను ప్రారంభించవచ్చో చర్చించారు. పిల్లలు నడుపుతున్న ఏటీసీ బైక్‌ను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. రాఫ్లింగ్, ట్రెక్కింగ్‌లను తిలకించారు. కొండకు వచ్చే సందర్శకులు ఒకరోజు ఇక్కడ గడిపేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. అటవీశాఖ ప్రాంగణంలోని పరిశీలించిన కలెక్టర్ మినీజూలో దేశవిదేశాలకు చెందిన పక్షులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సాహస పర్యాటకులు కొండపై ట్రెక్కింగ్ చేసేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

కొండ అంచుకు కలెక్టర్ ట్రెక్కింగ్

కొండపై ట్రెక్కింగ్ ఏర్పాట్లు చేయడం ద్వారా సాహస క్రీడాకారులను ఆకట్టుకోవచ్చని చెప్పిన కలెక్టర్ సాయంత్రం కొండ అంచుపైకి ట్రెక్కింగ్ చేశారు. ఆటవీ అతిథిగృహం వద్ద కొండపైకి కృష్ణా టెంపుల్ మీదుగా బండరాళ్లపై నడుచుకొంటూ హార్సిలీహిల్స్ అంచుకువెళ్లారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని ఏకైక పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ ఒక్కటే ఉందన్నారు. దీన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా అతిథులను ఆకట్టుకునేలా చెట్లపై అతిథిగృహాల నిర్మాణం గురించి పరిశీలించాలని అధికారులను ఆదేశించామన్నారు. సాహసికుల ట్రెక్కింగ్ కోసం కొండకింద నుంచి పైకి వచ్చేలా అడవిలో మూడు-నాలుగు మార్గాలను పరిశీలించనున్నట్టు చెప్పారు. గాలిబండపై వ్యూపాయింట్ నిర్మాణం, పిల్లల కోసం బ్లూ గార్డెన్ ఏర్పాటు చేస్తామన్నారు. కొండపై ఒబెరాయ్ హోటల్ నిర్మాణం కోసం ప్రభుత్వం భూమి కేటాయించిందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ మురళీ, డీటీఓ నాగభూషణం, డీఎల్‌డీఓ లక్ష్మీపతి, డీఎల్‌పీఓ జయకుమారి, ఎంపీడీఓ శంకరయ్య, డీటీ హరికుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలాజీ, ఏఈ దినేష్‌కుమార్, సర్వేయర్ శ్రీవాణీ, ఖాదర్‌బాషా, మంజుల పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే సస్పెండ్ చేస్తా

జగనన్న కాలనీల్లో పేదల ఇళ్ల నిర్మాణాలు, సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం చేసే అధికారులను సస్పెండ్ చేస్తానని కలెక్టర్ హెచ్చరించారు. శనివారం బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించిన కురవానికుంటలో పర్యటించారు. ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.పనులు పరిశీలించేందుకు 15రోజుల తర్వాత మళ్లీ వస్తానని అన్నారు.

ఈ కాలనీకి..వస్తూనే ఉంటా..

కురబలకోట: తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా శనివారం మండలంలోని కంటేవారిపల్లె జగనన్న కాలనీ లేఅవుట్ వద్ద కలుసుకున్నారు. జగనన్న కాలనీల ప్రగతిపై మాట్లాడుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మరో కార్యక్రమానికి వెళ్లిపోయారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కంటేవారిపల్లె జగనన్న కాలనీ లేఅవుట్ లబ్ధిదారులతో మాట్లాడారు. తాను తరచూ ఇక్కడికి వస్తూనే ఉంటానన్నారు. అధికారులతో సమస్యలుంటే చెప్పవచ్చన్నారు. నెలనాటికి అందరూ పునాదులు పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు బి.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నాటి స్ఫూర్తే.. నేటి లక్ష్యంగా..

ప్రతి ఏటా NEETలో పురోగమనమే ధ్యేయంగా

MBBS Seats Achieved from 2012-22

900+



సీనియర్ ఫ్యాకల్టీ సారధ్యంలో బోధన, ఒత్తిడిలేని విధానాలు పాటిస్తూ.. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులపట్ల ఆసక్తి పెంచే పాఠ్య ప్రణాళికా ప్రోగ్రామ్స్‌ను రూపొందించి, సాధారణ విద్యార్థితో సైతం NEETలో జాతీయ స్థాయి విజయాలు సాధింపచేస్తోంది విశ్వసాయి.

అడ్మిషన్లు జరుగుచున్నవి

హాస్టల్ వసతి కలదు

2024 NEET LONG TERM (V JAIN-α) STARTS on 24-05-2023

2023 - NEET పరీక్ష వ్రాసి మెడికల్ సీటు సాధించలేమనే సందేహం గల విద్యార్థులకు...

ప్రోత్సాహక ఫీజు రాయితీ

విభాగం	మార్కులు	ఫీజు రాయితీ
NEET	400లకు పైగా	కోచింగ్ ఫ్రీ
Intermediate	950లకు పైగా	50%
NEET	350 నుండి 400 వరకు	50%

విశిష్టతలు
- NCERT పాఠ్యప్రణాళిక ప్రకారం బోధన
- అసైన్‌మెంట్లు
- వారాంతపు టెస్టులు
- క్యుములేటివ్ టెస్టులు
- హ్యాండ్ పేపర్‌లు

Dr.N.Satyanarayana & G.Krishna Mohan's
VISWASAI NEET MEDICAL ACADEMY
NELLORE | TIRUPATI

NELLORE : Annamaiah Circle, Magunta Layout.
☎ : 0861-3553352, 9160670002, 7981508797, 8886770470, 8886627820.
TIRUPATI : Bairagi Patteda, Opp. Babu Jagjeevanram Park. Cell : 9160670004, 8886667012, 7013, 7014.

క్లుప్తంగా

సీఐపై డీఎస్పీకి ఫిర్యాదు

రాజంపేట : పట్టణ సీఐ నరసింహారావుపై రాజంపేట డీఎస్పీ చైతన్యకు ఫిర్యాదు చేసినట్లు రాజంపేట బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శిల్పిరాజాచారి శనివారం విలేకర్లకు తెలిపారు. ఇటీవల తమ తమ్ముళ్ల మధ్య జరిగిన ఘర్షణలో తనపైన, తన భార్యపై దాడి జరిగిందన్నారు. ఈ కేసు వ్యవహారంలో తన పట్ల ఇష్టానుసారంగా దూషించి, చేయిచేసుకున్నాడని డీఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. డీఎస్పీ సానుకూలంగా స్పందించారన్నారు. తనకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానన్నారు.

గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ పురుషోత్తం రాజు

సిద్దవటం(ఒంటిమిట్ట) : గతేడాది పట్టుబడిన గంజాయి కేసులో పరారీలో ఉన్న వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... గత ఏడాది అక్టోబర్ నెలలో 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో కొందరిని అరెస్టు చేయగా కేరళ రాష్ట్రం త్రిశూల్ జిల్లా పాడూరు మండలానికి చెందిన కృష్ణన్ పరారీ అయ్యాడన్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ పర్యవేక్షణలో సిద్దవటం ఎస్ఐ తులసి నాగప్రసాద్ సిబ్బందితో కలిసి వెళ్లి కేరళ రాష్ట్రంలో ఉన్న కృష్ణన్‌ను అరెస్టు చేసి, సిద్దవటం కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

యువకుడిపై కత్తితో దాడి

చింతకొమ్మదిన్నె : కడప నగర సమీపంలోని ఇందిరానగర్ వద్ద సాయి కిరణ్ రాజు అనే యువకునిపై పవన్ కుమార్ అనే యువకుడు కత్తితో దాడి చేసి గాయపరిచినట్లు సీకేదిన్నె ఎస్ఐ భూమా అరుణ్‌రెడ్డి తెలిపారు. ఇందిరా నగర్ గ్రామానికి చెందిన సాయి కిరణ్ రాజు, పవన్ కుమార్‌లు కొద్ది రోజుల క్రితం కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ వద్ద ఓ యువతి విషయమై వాదులాడుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ దాడి జరిగింది.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం సులభం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. శ్రీనివాస ఆంజనేయమూర్తి
- జిల్లాలో ఇప్పటివరకు 12876 కేసుల పరిష్కారం, కక్షిదారులకు రూ.2,36,42,291 నష్టపరిహారం





మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. శ్రీనివాస ఆంజనేయమూర్తి, పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు

కడప అర్బన్ : జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం సులభతరమని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి అన్నారు. జాతీయ న్యాయసేవాధికారసంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం కడపలోని న్యాయసేవాసదన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 22 బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. 33,743 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జాతీయలోక్ అదాలత్‌లో న్యాయమూర్తులతోపాటు న్యాయవాదులు, పోలీసులు, వివిధ శాఖల అధికారులు పాలు పంచుకునేలా ఎప్పటికపుడు సమావేశాలను నిర్వహించి తమ వంతుగా కృషి చేశామన్నారు. జాతీయ లోక్ అదాలత్‌కు వచ్చిన కక్షిదారుల కోసం ఎస్‌బిఐ వారి సౌజన్యంతో అన్నప్రసాదాన్ని అందజేశారు. కాగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 12876 కేసులను పరిష్కరించారు. కక్షిదారులకు 2,36,42,291 నష్టపరిహారంగా చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, లోక్ అదాలత్ సభ్యులు, కక్షిదారులు, వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగింది. కోవిడ్ –19 నియమావళిని అనుసరిస్తూ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ప్రత్యేకంగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవాధికారసంస్థ సెక్రటరీ, జడ్జి ప్రదీప్‌కుమార్‌తోపాటు న్యాయమూర్తులు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సీ.ఎస్. మూర్తి, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి గీతా, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రసూన, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి, కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీ.వి రాఘవరెడ్డిలు పాల్గొన్నారు.

ఇద్దరు యువతుల అదృశ్యం



మానస (ఫైల్)



స్పందన (ఫైల్)

ముద్దనూరు : మండలంలో వేర్వేరు గ్రామాలకు చెందిన ఇద్దరు అమ్మాయిలు అదృశ్యమైనట్లు స్థానిక పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ నరేష్ బాబు సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని యామవరం గ్రామానికి చెందిన మానస(19) జమ్మలమడుగులో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అమ్మాయి కోసం చుట్టుపక్కల విచారించినా సమాచారం లేకపోవడంతో మానస తల్లి సునంద పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముద్దనూరులోని ఎస్వీ గిరి కాలనీకి చెంది న స్పందన (17) ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 1 గంట సమయంలో ఇంటి వద్ద నుంచి అంగడికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. స్పందన తల్లి నాగలక్షుమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



పట్టుకున్న ఎర్రచందనం దుంగలు, స్మగ్లర్లతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సుండుపల్లె (రాజంపేట) : రాయవరం సెక్షన్ రోళ్లమడుగు వద్ద 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, అందుకు సంబంధించి ముగ్గురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. డీఎస్పీ చెంచుబాబు ఆదేశాల మేరకు ఆర్‌ఐలు సురేష్ కుమార్‌రెడ్డి, చిరంజీవులు బృందం సానిపాయి, తిరుపతి బేస్ క్యాంపుల నుంచి కూంబింగ్ నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఐ రాఘవేంద్ర సానిపాయి నుంచి బయలుదేరి గొల్లపల్లె, మల్లిమడుగు పాయింట్లను తనిఖీ చేశారు. రాయవరం సెక్షన్ వానరాసిపల్లె ఫారెస్టు బీటు వద్ద రోళ్లమడుగు మార్గంలో వెళుతుండగా, శనివారం తెల్లవాజామున ఊటగుంట వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. వారు దుంగలను పడేసి పారిపోయారు. తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన భాగ్యరాజ్(29)ను పట్టుకోగలిగారు. పారిపోయిన వారి ఆచూకీ కోసం తిరుపతి బేస్ క్యాంపు అనుపల్లె వద్ద కూంబింగ్ చేస్తున్న ఆర్‌ఎస్‌ఐ వినోద్‌కుమార్ బృందానికి సమాచారం ఇచ్చారు. వీరు ఆ మార్గంలో తనిఖీలు చేశారు. ఇద్దరు వ్యక్తులు బైకులో కనిపించారు. వారిని విచారణ చేశారు. ఊటగుంట నుంచి తప్పించుకున్న వారిగా గుర్తించారు. తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన ఓంశివన్ (32), చిత్తూరు జిల్లా ఇరువారానికి చెందిన మెయినుల్లా (40)గా గుర్తించారు. వీరి నుంచి రెండుబైకులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. వీరిని తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసుస్టేషన్‌కు తీసుకు వెళ్లారు. స్వాధీనం చేసుకున్న 334 కిలోల బరువు కలిగిన దుంగల విలువ రూ.10 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఎస్ఐ బీ.మోహన్‌నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ ఉద్యోగులపై చర్యలు

జిల్లా కలెక్టర్ గిరీషా

సాక్షి ఎఫెక్ట్..



సీటీఎం మార్గంలోని డీసీ ల్యాండ్‌లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

కురబలకోట : విలువైన డీసీ (అణగారిన వర్గాల)భూమిని అనర్హుడికి అప్పగించిన రెవెన్యూ ఉద్యోగులపై చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా తెలిపారు. శనివారం కురబలకోట మండలం కంటేవారిపల్లె జగనన్న లే అవుట్ పరిశీలన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని సీటీఎం మార్గంలోని డీసీ భూమికి అక్రమంగా అనర్హుడికి వన్‌బీ, పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చిన అప్పటి రెవెన్యూ ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కాగా ఇటీవల సదరు భూమిని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ స్వాధీనం చేసుకున్నారు. వెబ్ ల్యాండ్ నుంచి ఆన్‌లైన్‌లో భూ వివరాలను కూడా తొలగించారు. ఈ విషయమై ఇటీవల సాక్షి దినపత్రికలో 'అక్రమార్కుడి చెర నుంచి భూమి స్వాధీనం' అనే వార్త ప్రముఖంగా ప్రచురితమైన విషయం తెలిసిందే. 15 ఏళ్ల క్రితం మదనపల్లెకు చెందిన వరదరాజ్‌కుమార్ మండలంలోని సీటీఎం మార్గం పక్కన సర్వే నంబరు 782/1లో 8.45 ఎకరాల భూమిని దళితుల నుంచి కొన్నారు. ఇది డీసీ (అణగారిన వర్గాల) భూమిగా రెవెన్యూ రికార్డులలో ఉంది. అప్పట్లో ఈ భూమి రిజిస్టర్ కూడా అయ్యింది. అప్పటి ఆర్ఐ వెంకటస్వామి, వీఆర్వో హేమాంబర్‌రెడ్డి అప్పుడున్న తహసీల్దారు నీలమయ్యను కూడా ఏమార్చి వన్‌బీ, పట్టాదారు పాసుబుక్కులకు సిఫారసు చేసి సంతకాలు చేయించారు. పైగా ఈ భూమిపై కోర్టులో కేసు కూడా నడుస్తోంది. రూ. లక్షల్లో చూపిన ప్రలోభాలకు తలొగ్గి అక్రమంగా అనర్హుడికి ఈభూమిపై హక్కులు కల్పించారన్న విషయం స్పష్టమవుతోంది. సాధారణ రైతులకు వన్‌బీ, పాసుబుక్కులకు అన్ని పత్రాలు ఉన్నా తిప్పించుకుంటారు. అలాంటిది అక్రమ భూమికి వన్‌బీ పాసుబుక్కు ఇచ్చారంటే ఎంత ముట్టి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాదు వీరు డీసీ భూమిని కాస్తా పట్టా భూమిగా రికార్డులలో చూపడం గమనార్హం. ఖాతా నంబరు 2009 కింద వన్‌బీ, పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చారు. హక్కులు ఏర్పడగానే ఈ భూమిని ఇతరులకు అమ్మడానికి బేరసారాలు సాగాయి. ఇది వివాదాస్పదంగా మారడంతో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. డీసీ రిజర్వుడ్ భూమిగా రెవెన్యూ రికార్డులలో ఉన్నట్లు నివేదికలు వెళ్లాయి. దీంతో సదరు భూమిని స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఈ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని ఎవ్వరూ ప్రవేశించరాదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ భూమి ప్రస్తుతం రూ.8 కోట్ల దాకా పలికే అవకాశం ఉన్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. వెబ్ ల్యాండ్ నుంచి కూడా వరదరాజ్‌కుమార్ పేరుతో ఉన్న భూవివరాలను తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వన్‌బీ, పట్టాదారు పాసుబుక్కులను రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉందన్నారు. కోట్ల విలువ చేసే భూములను అక్రమంగా అప్పజెప్పారన్న కారణంగా సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ భూమిలో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

M/s. P.L.R.Projects Pvt. Ltd.
10-34,Maruthi Nagar, M.R.Palli,TIRUPATI,
E-mail:plrtpt@plrprojects.com | venkatesvenna@plrprojects.com
Requires the following persons
1.Senior Accountant: B.Com with 8+ years Experience Good Knowledge in GST
2.Accountants : B.Com, with 2+ years experience in TALLY.
Apply for the above posts with Complete CV
For Further Information Please contact:
98858 78883 / 98488 24220

పోలీసుల పేరిట అపరిచితుల వసూళ్లు

రాజంపేట : రాజంపేటలో కొంత మంది వ్యక్తులు పోలీసువారి ఫొటోలను డిస్‌ప్లే పిక్‌గా పెటుకుని, రాజంపేట ఎస్ఐ అని పరిచయం చేసుకొని అత్యవసరంగా డబ్బు అవసరం ఉందంటూ ఫోన్‌కాల్, వాట్సాప్‌యాప్ ద్వారా ఫోన్ చేసి పంపాలని అడుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రాజంపేట అర్బన్ సీఐ నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజంపేట పోలీసులు డబ్బు అవసరమని ఎవరినీ అడగడం లేదన్నారు. పోలీసులు ఫోన్ చేసి డబ్బు ఇవ్వాలని కోరలేదన్నారు. ఎవరో పోలీస వారి పేర్లు చెప్పి మోసపూరితంగా డబ్బులు అడుగుతున్నారన్నారు. డబ్బు పంపిస్తే మోసం పోయే అవకాశం ఉందన్నారు. అటువంటి ఫోన్లు ఏమైనా వస్తే రాజంపేట పట్టణ పోలీసులు 9121100569, 9121100570, 9121100571 నంబర్లకు తెలపగలరన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అల్లుడి చేతిలో మామ హతం

- మదనపల్లె నీరుగట్టువారిపల్లెలో దారుణ హత్య
- పెద్దమనుషుల సమక్షంలోనే కత్తెరతో పొడిచి..
- అడ్డొచ్చినా భార్యపైనా దాడి





శ్రీనివాసులు మృతదేహం, గాయపడిన పావని


మదనపల్లె : పిల్లనిచ్చిన మామ.. అల్లుడి చేతిలో హతమయ్యాడు. కుమార్తె వేధింపులపై నిలదీయడమే ఆయన ఆయువుకు అపాయం ఏర్పడింది. ఆవేశానికి లోనై.. కత్తెరతో మామను విచక్షణారహితంగా పొడిచి దారుణంగా హత్య చేసిన సంఘటన శనివారం రాత్రి మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలో జరిగింది. బాధితులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు... శ్రీ సత్యసాయి జిల్లా ఆమడుగూరు మండలం జౌకులకొత్తపల్లె పంచాయతీ ఇద్దేవాండ్లపల్లెకు చెందిన ఆకుల శ్రీనివాసులు (55) చేనేత కార్మికుడుగా పని చేస్తున్నాడు. అతనికి భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు అరుణ, పావని ఉన్నారు. రెండో కుమార్తె పావనిని పెద్దమండ్యం మండలం వెలిగల్లుకు చెందిన శంకరప్ప కుమారుడు ఎస్.హరికృష్ణకు ఇచ్చి తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిపించారు. హరికృష్ణ భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. వీరికి మోక్షిత్ (7), నవ్యశ్రీ (4)లు సంతానం కలరు. అయితే హరికృష్ణ మద్యానికి బానిసై భార్యను తరచూ వేధింపులకు గురి చేస్తున్నాడు. గతంలో వేధింపులు భరించలేక భార్య పావని పుట్టింటికి వెళ్లిపోయి అక్కడ ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. అనంతరం పెద్దలు ఒప్పించి పంపడంతో తిరిగి భర్తతో కలిసి ఉంటూ.. ఏడాది నుంచి మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లె పాతూరు రాములవారి ఆలయం సమీపంలో నివసిస్తున్నారు.

కుమార్తె, అల్లుడి గొడవలతో..

మూడు వారాల క్రితం భార్యాభర్తలు కుటుంబ సమస్యలపై గొడవపడి హరికృష్ణ పావనిని కొట్టడంతో భర్తకు చెప్పకుండా పుట్టింటికి వెళ్లిపోయింది. తల్లిదండ్రులు ఆమెకు నచ్చజెప్పి, అల్లుడికి ఫోన్ చేసి కుమార్తెను నాలుగు రోజుల క్రితం మదనపల్లెకు పంపారు. ఈ క్రమంలో భార్యాభర్త మళ్లీ గొడవపడ్డారు. ఈ విషయమై పావని తండ్రికి ఫోన్ చేసి చెప్పడంతో తాను శనివారం వస్తానని చెప్పాడు. ఆ ప్రకారం శనివారం సాయంత్రం అల్లుడు, కూతురి కుటుంబ సమస్యపై చర్చించేందుకు కుమార్తె ఇంటికి వచ్చాడు. శ్రీనివాసులుతోపాటు కుమార్తె పావని, అల్లుడు హరికృష్ణ, అతని తండ్రి శంకరప్ప, పావని మేనమామ హరి సమక్షంలో ఇంటిలోనే పంచాయితీ నిర్వహించారు. కుటుంబ సమస్యలపై ఇరువురికి సర్దిచెప్పారు. ఇందులో భాగంగా వియ్యంకులు శ్రీనివాసులు, శంకరప్పలు వాదులాడుకున్నారు. సమస్య సర్దుబాటు చేసి బయటకు వస్తుండగా హరికృష్ణ ఇంటిలోని టైలరింగ్ కత్తెర తీసుకుని ఒక్కసారిగా మామ శ్రీనివాసులుపై దాడికి పాల్పడ్డాడు. కత్తెరతో కడుపులోను, భుజంపైన విచక్షణా రహితంగా పొడిచాడు. భార్య పావనిని పొడిచేందుకు ప్రయత్నించాడు. పెద్ద మనుషులు అడ్డుపడ్డారు. అయినా ఆమె గాయాల పాలైంది. ఇంతలో రక్తపుమడుగులో పడివున్న శ్రీనివాసులును హుటాహుటిన 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీగదికి తరలించారు. కుటుంబ సమస్యలతో గొడవలు ఏర్పడి వాటిని పరిష్కరించేందుకు వచ్చిన తన తండ్రిని మామ శంకరప్ప ప్రోద్బలంతో భర్త హరికృష్ణ పొడిచి చంపాడని పావని ఆరోపించింది. సంఘటనా స్థలాన్ని టూటౌన్ సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ లోకేష్‌రెడ్డిలు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అయితే మామను హత్య చేసిన అల్లుడు హరికృష్ణ సంఘటన అనంతరం నేరుగా టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలిసింది.

గంగమ్మ జాతర నిర్వహణకు చర్యలు


- నిర్వాహకుల అభిప్రాయం తెలుసుకొని నిర్ణయం తీసుకుంటాం
- దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్



బలిజపల్లె గంగమ్మ సన్నిధికి సంబంధించిన ఫైల్‌ను పరిశీలిస్తున్న దేవదాయ ఏసీ విశ్వనాథ్

రాజంపేట టౌన్ : బలిజపల్లె గంగమ్మ జాతరను నిర్వాహకులు నిర్వహిస్తారా? లేదా అని వారి నుంచి అభిప్రాయం తెలుసుకున్న తరువాత జాతర నిర్వహణ విషయమై తాము నిర్ణయం తీసుకుంటామని దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. 2012లో గంగమ్మ సన్నిధిని దేవదాయ శాఖలోకి తీసుకునేందుకు యత్నించగా, ఆ సమయంలో కొందరు జాతర నిర్వాహకులు కోర్టుకు వెళ్లడంతో.. గంగమ్మ సన్నిధి, జాతరకు సంబంధించిన పూర్తి వివరాలతో దేవదాయశాఖ ఫైల్‌ను తయారు చేసింది. ఆ ఫైల్‌ను శనివారం ఆయన రాజంపేటలోని దేవదాయశాఖ కార్యాలయంలో పరిశీలించి అందులోని పూర్తి వివరాలను చదివి తెలుసుకున్నారు. అనంతరం ఆయన బలిజపల్లెలోని గంగమ్మ సన్నిధిని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది జాతర నిర్వహించే విషయంలో నిర్వాహకుల మధ్య వివాదాలు తలెత్తి జాతర చేయడం లేదని భక్తుల నుంచి తమకు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఏటా జరిగే గంగమ్మ జాతరకు లక్షమందికి పైగా తరలి వస్తారని, అందువల్ల భక్తుల విశ్వాసాలను దృష్టిలో ఉంచుకొని జాతర నిర్వహించేందుకు తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నిర్వాహకులు జాతర చేస్తారో లేదో తెలుసుకునేందుకు వారికి నోటీసులు పంపుతున్నట్లు తెలిపారు. నిర్వాహకులంతా తాము జాతర చేయలేము అని చెబితే అప్పుడు తాము జాతర నిర్వహించే విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భక్తులు ఆరాధించే దేవతలు, దేవుళ్లు, అందుకు సంబంధించిన ఉత్సవాల విషయంలో ఎవరైనా అలసత్వం వహిస్తే.. భక్తుల విశ్వాసాలు, వారి మనోభావాలను దృష్టిలో ఉంచుకొని దేవదాయశాఖ స్పందిస్తుందన్నారు. బలిజపల్లె గంగమ్మ ఎంతో విశిష్టత సంతరించుకుందని, ప్రతి ఆది, గురువారం కూడా వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నట్లు ప్రజల ద్వారా తమకు సమాచారం వచ్చిందన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులు అమ్మవారికి సమర్పించే నగదు, ఇతర కానుకలను ఎవరంటే వాళ్లు తీసుకెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అందువల్ల అమ్మవారి సన్నిధిని దేవదాయశాఖలోకి తీసుకుంటే భక్తుల సొమ్ముతో వారికి అనేక సౌకర్యాలు కల్పించేందుకు వీలవుతుందన్నారు. అమ్మవారి సన్నిధిని దేవదాయశాఖ పరిధిలోకి తీసుకునే విషయమై 11 సంవత్సరాలుగా కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. తమ న్యాయవాది ద్వారా ఫైల్‌ను బెంచ్‌పైకి తెప్పించి కోర్టు అనుమతితో అమ్మవారి సన్నిధిని దేవదాయశాఖ పరిధిలోకి తీసుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇదిలావుంటే జాతర నిర్వాహకులు జాతర చేయకున్నా దేవదాయశాఖ అధికారులు ముందుకు వచ్చి జాతర చేసేందుకు ప్రయత్నిస్తుండటంతో భక్తుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ రాజంపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ శివయ్య, ఈఓ కొండారెడ్డి, ఏఈఓ పోలి సుధీష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టూరిజం ఉద్యోగిపై హత్యాయత్నం



గాయపడిన రఫీక్ అహ్మద్

మదనపల్లె : భూవివాదాల కారణంగా జరిగిన గొడవలో ఏపీ టూరిజం ఉద్యోగిపై అతని మేనమామ కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం మదనపల్లెలో జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు.. పట్టణంలోని ప్యారానగర్‌కు చెందిన రఫీక్‌అహ్మద్(33) విజయవాడలోని ఏపీ టూరిజంశాఖలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. మదనపల్లెలోని బీకే పల్లె కాలనీలో వారసత్వంగా వచ్చిన స్థలంలో ఇల్లు నిర్మిస్తుండగా, మేనమామ హుస్సేన్ వచ్చి అడ్డుకున్నాడు. స్థలం విషయమై ఇదివరకే వీరిద్దరూ పలుమార్లు గొడవపడ్డారు. ఈ క్రమంలో శనివారం మరోసారి ఇద్దరి మధ్య స్థలం వద్ద వివాదం తీవ్రస్థాయికి చేరుకుంది. ఆవేశంలో మేనమామ హుస్సేన్ కత్తితో రఫీక్ అహ్మద్‌పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గాయపడిన బాధితుడ్ని కుటుంబసభ్యులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సందర్భంగా బాధితుడు రఫీక్‌అహ్మద్ మాట్లాడుతూ.. తన తాత మగ్బూల్‌హుస్సేన్ తన తల్లి హబీదాబేగంకు ఇచ్చిన స్థలంలో తాను ఇల్లు నిర్మిస్తుండగా మేనమామ హుస్సేన్ అడ్డుకుని కత్తితో పొడిచినట్లు తెలిపాడు. తన తాత మగ్బూల్‌హుస్సేన్ తమకు ఇచ్చిన స్థలంలో వేరెవ్వరికీ హక్కులు రాయలేదని, ఆస్తి కేవలం తమకు మాత్రమే చెందుతుందని తెలిపినప్పటికీ ఉద్దేశపూర్వకంగా హుస్సేన్ తమను బెదిరిస్తూ.. కావాలనే గొడవ పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. హుస్సేన్‌తోపాటు ఆయన కుమారుడు అఖిల్‌పీర్ తన తల్లి హమీదా బేగం, తమ్ముడు మహమ్మద్‌గౌస్‌పై దాడికి పాల్పడినట్లు చెప్పాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
ఉచిత విద్య+హాస్టల్
■ గవర్నమెంట్ కాలేజ్‌లో DMLT (బ్లడ్ టెస్ట్) కోర్స్ కలదు. ఫ్రీ ఎడ్యుకేషన్ + ఫ్రీ హాస్టల్ వసతి కలదు. సంప్ర :జి. మురళీ, సెల్ : 9030661651, ATP. [A-745]

REAL ESTATE
PLOT FOR SALE
■ తిరుపతి,ఏర్పేడుIIT,IISER స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, అడిడాస్ షూ కంపెనీ, సోమాని టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేషనల్ హైవేకి అనుకొని CC/BT రోడ్స్, ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీతో తుడ అప్రూవల్ ప్లాట్లు కలవు. 9848024768. [T-4156]

SHOP FOR SALE
■ కమర్షియల్ షాపు రూం పొడవు 30 Sft x 10 Sft మొత్తం 1/4 కుంట 300 అడుగులకు తక్కువగా, చిత్తూరు బస్టాండ్ దగ్గర, మదనపల్లె అమ్మకమునకు కలదు. సంప్ర: 9010101011. [C-1161694]

SERVICE
LADIES HOSTEL
■ కడప మహిళలకు శుభవార్త కేవలం రూ. 2500/- మాత్రమే న్యూబ్రాంచ్ బాలాజీ నగర్,ITI సర్కిల్ దగ్గర నిర్మల లేడీస్ హాస్టల్ వసతి, ఫుడ్, wifi, Cool Mineral water, Hot water 9966889952. [C-784898]

డాక్యుమెంట్ పోయినది
■ డాక్యుమెంట్ నెంబర్: 2187/95, Smt. N. Bhagya Sree, D/o. Ranga Reddy, Aged about 28 years, Occupation Engineer, R/o. H.No: 6-1-595/36, Padmavathi Nagar, Kairatabad, Hyderabad, A.P., Present Banjara Hills Road No.12, Hyderabad, A.P., North: Neighbours Plot, South: Plot No: 54, East: Plot No: 40, West : 30 wide Road అను వారికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. దొరికిన వారు తెలుపగలరు. సెల్: 9154222266. [C-1161004]

BUSINESS OFFER
■ ట్రేడింగ్ ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకొనే అద్భుత అవకాశం. Ph: 7013168624 [H-796783]
■ Ladies Waste Hair Export చేసేందుకు అవకాశం కలదు. ఆంధ్ర తెలంగాణ నుంచి డైరెక్ట్ Buyers తో బిజినెస్ మీటింగ్ హైదరాబాద్‌లో జరుగును. Cell: 6302675236 [HA-10778]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

HEALTH CARE
NEURO
■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060. [T-494]

RHEUMATOLOGY
■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1325]

HEARING AIDS
■ చెవి లోపల చెవి వెనుక అమర్చుకొను డిజిటల్, ప్రోగ్రామబుల్ హియరింగ్ ఎయిడ్స్ కొరకు సంప్ర: 98490 85342, తిరుపతి స్పీచ్ & హియరింగ్ సెంటర్, కొంకావీధి, తిరుపతి. [T-1377]

WANTED
■ కడప టౌన్ క్రిస్టియన్ లైన్ లోని ప్రముఖ చిన్న పిల్లల హాస్పిటల్ మందుల షాప్ నందు అభ్యర్థులు కావలెను.అర్హత:10th-ఇంటర్. అకామిడేషన్ కలదు సంప్ర 9440957006. [C-1161242]
■ WANTED TEACHER'S for 6-10th, Math, Hindi, Eng, Sci, Soci, Pre Pri, Drivers, Aayas, Sal (10 K- 15 K), Kadapa High School, Proddatur. Cell: 9912047939, 9618280816. [C-1161003]
■ WANTED TEACHERS Hindi, English & Computer Teacher (High School), Maths & Chemistry (VI-X), IIT-Faculty & Principal (Female), experinced Persons only. Cont: Gowlham E.M. School, Nagulakatta (St.), Jammalamadugu. Cell: 9100403080, 8106109588. [C-785975]
■ WANTED TEACHERS for Pre-Primary Teachers: 9 (Nursery, LKG& UKG), Primary Teachers: 23 Posts (Telugu-4, Hindi-4, English-7, Maths-3 & Evs-5) High School Teachers: 12 Posts (Telugu-1, Hindi-1, English-2, Maths-2, Physics-2, Biology-2 & Social-2) If Intersted, Send Resume To vedaspublicschool@gmail.com / Whatsapp to 7989434503. [C-785979]

■ పల్లా హాస్పిటల్ 7 రోడ్ సర్కిల్ నందు పని చేయుటకు B.Sc నర్సింగ్ స్టాఫ్(M/F), మరియు వార్డ్ బాయ్స్ కావలెను. సంప్ర: 9849040153. [C-1161239]
■ TEACHERS WANTED To MONTFORT SCHOOL (B.Ed is must), Subject Teachers: for High school in ENGLISH, MATHEMATICS, SCIENCE: Physics, Mail your resume to our email and submit the written application at the earliest in the school office. Interview will be on 19 & 20th May Phone: 7995351591, 9010687003. Email: montfortschool.kadapa@gmail.com, School Bus Drivers Wanted, ADMISSION OPEN. [C-1161243]
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిటింగ్ చేయుటకు 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకు సంప్ర: 9063132743 [G-786305]
■ Sales Executives for Tirupathi, Chittoor, YSR Kadapa, Annamayya. Addt & Mintt Industries Private Ltd. Near Gudur, Kota Mandal, Tirupathi Dist. 98482 67839 [NA-3877]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవటానికి స్త్రీ/పురుషులు ఆయాలు కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr.Q:5th-డిగ్రీ, 10-30వేలు జీతం. భో+వ ఫ్రీ. Hyd. 7993583999 [HA-165]
■ మదనపల్లి పరిధిలో(CTM) మిల్క్ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q: Min.10th, A:40 సం. లోపు, డ్యూటీ 12 గం.లు, జీతం:20,000, ✆ 6281813795. [T-1201285]
■ చిన్న Agency ప్రొడక్టుల కేంద్రంగా కడప జిల్లా మొత్తం Field Staff-50 No 20,000 జీతం, Dealer/Partner(25) అధిక ఆదాయం కోసం. ✆ 9390900977. [T-1426]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోర్టల్ పనులకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. 8341371684 [G-786247]
■ Wanted Collection Agent willing to work under distributor .Qualification - 12th / inter. Experience: 0 to 3 years, salary - 15000 to 25000 contact:8333999939 [WB-3501]
■ వనితా కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-797521]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899 [HA-157]
■ బ్యాంక్స్‌లో పర్మినెంట్‌గా (Office work) ఖాళీలు : 210 Q: 10th-డిగ్రీ, కం॥ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, క్యాషియర్స్, PO's జీ॥ 24000/- Ph:7816010774 [H-781424]
■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]
■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెర్బ్ ప్రొడక్ట్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు (60000/-) సంప్ర: 9381273113, 8179714596 [G-785817]
■ WANTED FEMALE TELECALLERS and Male Executives. Further Details Contact : 99511 41517, 98498 04431. [NA-11438]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించుకొని పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులు కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705944423
9705907418
9010223797
9010072409